News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :166 | ఖమ్మం | శుక్రవారం, జూలై 24, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# వాయిదా పర్వం

## పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు
- విద్యార్థుల భవిష్యత్ నాశనం చేసిందే బిజెపి
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- మోడీ ట్వీట్‌పై రాహుల్, అభిజిత్ దీప్కె



పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత 12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో వివరాలు 2లో..

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

- ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ
- విద్యార్థులతో చర్చలకు మేం సిద్ధం
- ఎప్పుడైనా..ఎక్కడైనా చర్చిద్దాం రండి
- సందేశం పంపిన కేంద్రమంత్రి జితేంద్రసింగ్



నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను వివరాలు 2లో..

## గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్

# బినామీ సంస్థ

## గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి



- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి
- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. వివరాలు 2లో..

## తెలంగాణ శాసనసభకు ఆధునిక హంగులు

### ఆధునీకరణ పనులు పరిశీలించిన సీఎం రేవంత్

తెలంగాణ శాసనసభ భవనంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో వివరాలు 2లో..

## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై కేటీఆర్ హెచ్చరిక
- గ్లోబరినాతో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు
- పగలు కాంగ్రెస్, రాత్రి బిజెపితో రేవంత్ సావాసం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా వివరాలు 2లో..

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన
- సీజేపీ ఆందోళనలపై పోలీసుల దృష్టి
- హింసాత్మక ఘటనలపై పోలీసుల కూపీ
- అవసరమైతే పాస్‌పోర్టులు రద్దుకు సిద్ధం?

నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర వివరాలు 2లో..

## యువత గొంతు నొక్కితే పతనం తప్పదు

### బిజెపికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం వివరాలు 2లో..

## డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

### సర్వీస్ తుపాకీతో కాల్చుకున్నట్లు గుర్తింపు

### సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు



నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో వాష్‌రూమ్‌లో స్వామి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్వామి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలిలో కానిస్టేబుల్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం వివరాలు 2లో..

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

- గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా
- టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు
- కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష వివరాలు 2లో..



## మహానగరం నడిబొడ్డున

# పేదోడికి ఇల్లు ఉండొద్దా

- పేదలకు ఇళ్లు కడితే.. ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే విష ప్రచారమా?
- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బీఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర వివరాలు 2లో..

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

### అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

### కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి వివరాలు 2లో..

## యువత ఆక్రోశానికి.. సమాధానమేదీ?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అవసరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చరిల్లు తోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు అన్నీ కలగలిపి వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోత్సహించాయనే చెప్పాలి. విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్న వారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారని చెప్పక తప్పదు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి మితిమీరి, రాజకీయ అవినీతి పెరిగి పోవడం, పాలకుల విలాసాలు, ప్రజలేమో అవస్థల పాలవుతున్న తీరు కారణంగా యువత నిరసనలకు ఉద్యమించిందని చెప్పక తప్పదు. దీనికి విదేశీ హస్తం ఉందనో లేదా మరే ఇతర కారణాలనో చూపి మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు కూడా మంచిది కాదు. సమస్యలను గుర్తించి పాలకలు తమ తీరును మార్చుకోవాలి. ఇది కేంద్ర రాష్ట్రాల పాలకలుకు ఓ హెచ్చరిక కావాలి. అలాగే ఈ యువ నిరసన ఒక ఆరంభం మాత్రమే. ఇది దావానలంలా విస్తరించినా ఆశ్చర్య పోనవసరం లేదు. పాలకులు బుద్ధి తెచ్చుకుని మారకపోతే యువత చరిత్ర సృష్టిస్తుందని చెప్పక తప్పదు.

## యువత గొంతు నొక్కితే పతనం తప్పదు

మొదటిపేజీ తరువాయి..

చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమన మంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు.




2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రత్యామ్నాయం అందిస్తోందన్నారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తోందని తెలిపారు. ప్రజల గొంతు వినే ప్రభుత్వాలే చరిత్రలో నిలుస్తాయన్నారు. 'భారత్‌ను భయంతో కాదు.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నడపాలి' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

### గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్

# బినామీ సంస్థ

మొదటిపేజీ తరువాయి..

ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.

బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి..

తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు. గ్లోబరీనా తన బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇప్పటికే పరువు నష్టం నోటీసులు పంపానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి.. ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించలేదని విమర్శించారు. లోక్‌భవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో ధర్నా చేయడం రాజకీయ నాటకం మాత్రమే అని విమర్శించారు. 'గ్లోబరీనా నిజంగానే నా బినామీ సంస్థ అయితే, అదే సంస్థతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేసుకుంది? మీ ప్రభుత్వమే ఆ సంస్థతో ఒప్పందాలు చేసుకుని, ఇప్పుడు అది నా బినామీ సంస్థ అని చెప్పడం ఎంతవరకు సమంజసం?' అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో.. రాత్రి బీజేపీతో ఉంటారంటూ దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కు ఒక మూట ఇస్తే, బీజేపీకి రెండు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. నేను సీబీఐ విచారణకు సిద్ధం.. రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి అంశంలో సిట్, సీబీఐ విచారణకు సిద్ధమా' అంటే మాజీ మంత్రి సవాల్ విసిరారు. మోదీ పేరును ప్రస్తావించడానికి కూడా సీఎం భయపడుతున్నారన్నారు. ఓ వైపు పాత కేసుల భయం, మరోవైపు అమృత్ పథకం, ఇతర కాంట్రాక్టుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాజీ రాజకీయాలు చేస్తున్నారన్నారు. గ్లోబరీనా సంస్థపై రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. రుజువు చేయాలని.. లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు. కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. హింసలో పాల్గొన్న వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేసే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. నిరసనల సమయంలో జరిగిన ఘటనలకు సంబంధించిన ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. సీసీటీవీ దృశ్యాలు, వీడియోలు, ఫొటోలు, ఇతర డిజిటల్ ఆధారాల ఆధారంగా హింసలో పాల్గొన్న వారిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాచారం. కాగా, నీట్ పేపర్ లీక్ వ్యవహారం, విద్యావ్యవస్థలో అవకతవకలకు నిరసనగా కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది.

## తెలంగాణ శాసనసభకు ఆధునిక హంగులు

మొదటిపేజీ తరువాయి..

తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనుల పురోగతిని ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రితో కలిసి మరమ్మతు పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాసనసభకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులను ఆదేశించామని తెలిపారు. శాసనసభ భవనం ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

మొదటిపేజీ తరువాయి..

పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు! పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం.

# వాయిదా పర్వం

మొదటిపేజీ తరువాయి..

సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు. అయితే ప్రధాని మోదీ ట్వీట్‌పై లోకసభ విపక్ష నేత, సీజేపీ గట్టి కౌంటర్ ఇచ్చాయి. విద్యార్థుల జీవితాలను దెబ్బ తీసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆరోపించాయి. ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్‌పై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు.విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నేరానికి పాల్పడిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మరోవైపు సీజేపీ కూడా మోదీ ప్రకటనపై దీటుగా స్పందించింది. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలన్నారు. విద్యార్థులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. తమ డిమాండ్స్ నెరవేర్చే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది.

### మహానగరం నడిబొడ్డున

## పేదోడికి ఇల్లు ఉండొద్దా

మొదటిపేజీ తరువాయి..

అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.

## నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

మొదటిపేజీ తరువాయి..

బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలను చేసింది. ఈ కేసులో జస్టిస్ ఎం. ఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం సోనమ్ బెయిల్‌ను రద్దు చేసింది. ఆమె మూడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. మారుతున్న సమాజంలో ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ. సమస్యలకు తక్షణ పరిష్కారాలు కావాలని వారు కోరుకుంటున్నారు. వ్యక్తిగత చట్టాలకు సంబంధించిన పలు కేసులు భవిష్యత్తులో కోర్టుల ముందుకు వస్తాయని జస్టిస్ సుందరేశ్ అన్నారు. ఇక ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనలర్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ సమాజిక మాధ్యమాల ద్వారా ప్రస్తుత తరానికి అధిక సమాచారం అందుబాటులో ఉందని అన్నారు. కానీ జ్ఞానం మాత్రం లేదని వ్యాఖ్యానించారు. వాట్సావ్‌లో షేర్ చేస్తున్న సమాచారమే జ్ఞానంగా చెలామణీ అవుతోందని జస్టస్ వరాలె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'హనీమూన్‌కు వెళ్లే భర్త తన వెంట బాడీగార్డులను కూడా తీసుకెళ్లినట్టు చెప్పే కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల మధ్య ఒకప్పుడున్న పరస్పర విశ్వాసం క్రమంగా తగ్గిపోతోంది. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఉమ్మడి కుటుంబాలు భార్యాభర్తల సమస్యలను మెరుగ్గా పరిష్కరించేవి' అని సొలిసిటర్ జనరల్ మెహతా చెప్పారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. 'మీరు ఉమ్మడి కుటుంబంలోని వారైతే అసంతృప్తిని ఎదుర్కోవడం, సర్దుకుపోవడం అలవాటు అవుతుంది. చిన్న కుటుంబాల్లోని వారు ఏదైనా తక్కువైతే మారాం చేస్తారు' అని వ్యాఖ్యానించింది. చిన్న కుటుంబాల కారణంగా జనాల్లో డిప్రెషన్ పెరుగుతోందన్న నివేదికలు కూడా ఉన్నాయని మెహతా చెప్పారు.

## సాధ్యమైనంత త్వరగా ఉద్యమకారుల గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

వివిధ సంఘాలతో చర్చించామని వివరించారు. ఉద్యమకారులను ఎలా ఎంపిక చేయాలి? ఎలా గౌరవించాలి అనే దానిపై అన్ని పార్టీల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని పార్టీలు స్వాగతించాయని తెలిపారు. సంఘాల నుంచి వచ్చిన సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలకు 13 వేల మంది హాజరయ్యారని వివరించారు. దాదాపు వెయ్యి మంది సూచనలు చేశారని చెప్పారు. అయితే ఈ సమావేశాలు ముగియలేదని అన్నారు. వీటిపై ఆన్‌లైన్‌లో అభిప్రాయాలు కూడా తీసుకుంటామని తెలిపారు. అందుకు సంబంధించిన తేదీలు ప్రకటించి.. ఉద్యమకారులు, సంఘాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఉద్యమకారులకు తగిన గౌరవం దక్కేలా ఈ కమిటీ పని చేస్తుందని చైర్మన్ కేశవరావు వివరించారు. త్వరలో వివిధ జిల్లాల్లో పర్యటించి.. ఉద్యమకారులు, సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తామని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను గౌరవిస్తామని తెలిపారు. ఆయనను కూడా ఈ చర్చలకు ఆహ్వానిస్తామని చెప్పారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడా సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్‌లోపే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్సీ దయాకర్ వివరించారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు


మొదటిపేజీ తరువాయి..

పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ




రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

## జగన్నాథపురంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్ తాళ్ళూరి స్వప్న



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జగన్నాథపురం: జగన్నాథపురం గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియను గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, కలిసి పరిశీలించారు.లి

ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ప్రక్రియ గురించి వివరాలు తెలుసుకొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన వివరాలను సమర్పించి ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.లి

ఈ కార్యక్రమంలో... జగన్నాథపురం బి ఎల్ వో చామర్తి కృష్ణమాచారి,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, మేట్టల కృష్ణ, గ్రామ ప్రజలు కోలేటి రవి, కేతబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు

## గాంధీనగర్ బొప్పారం గ్రామాలలో బి ఎల్ ఏ తో సమావేశం నిర్వహించిన

**టిఆర్ఎస్ జిల్లా నాయకులు.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలో గాంధీనగర్. బొప్పారం గ్రామాల్లో బిఎల్ఎ తో మీటింగ్ నిర్వహించటం జరిగినది ఈ సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ప్రతి పౌరుడికి ఓటు నమోదు చేసే విధంగా బిఎల్ యలు కృషి చేయాలని కోరడం జరిగింది ప్రజలందరూ భాగస్వాములు అయ్యే విధంగా కృషి చేయాలి టిఆర్ఎస్ పార్టీ మండలంలో అన్ని గ్రామాల్లో ప్రతి పౌరుడికి ఓటు ఉండే విధంగా కృషి చేయాలని కోరడం జరుగుతుంది(ంఱతీ ) ప్రోగ్రాంలో బి ఎల్ఓ కి సహకరించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బొడ్డు వెంకట రామారావు బొప్పారం సర్పంచ్ రహీం తుల్లా మాజీ సర్పంచ్ ఎస్కే సిలార్ సాబ్ కాలింగ్ డేవిడ్ తునికిపాటి పూర్ణచంద్రరావు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ చెలికేసి వెంకటేశ్వర్లు బత్తుల కొండలు మేకల ప్రసాద్ బి ఎల్ ఏ లు గురుజాల సంజీవరావు చలవాది లక్ష్మణ్ లింగం అశోక్ ంఎ.జావిద్ యాదా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## రేపల్లెవాడ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రేపల్లెవాడలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఌ విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను యువజన కాంగ్రెస్ నాయకులు మడిపల్లి రాంప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు కట్టా ధర్మారావు (రూ.14,000), మడిపల్లి రమేష్ (రూ.30,000), బంధం మమత (రూ.30,000)లకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మడిపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనందించడం అభినందనీయమన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, చేపల సొసైటీ అధ్యక్షుడు మాసిపోయిన రామారావు, వార్డు సభ్యులు మడిపల్లి నాగమల్లేశ్వరరావు, మడిపల్లి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కొమ్మినేని ప్రసాద్, మడిపల్లి కిరణ్ బాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవనం ఉంది... విద్యార్థులే కరువు

- ప్రధాన కేంద్రానికి దూరంగా 'భవిత' కేంద్రం
- విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు..
- ఉపాధ్యాయుడు కాలక్షేపమేనని ఆరోపణలు

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు జూలై 23 2026:** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారుల కోసం ప్రభుత్వం ఆధునిక వసతులతో నిర్మించిన 'భవిత' ప్రత్యేక విద్యామూల్యాంకన కేంద్రం విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల ప్రధాన కేంద్రానికి సుమారు కిలోమీటర్ దూరంలో, ఐకేపీ కార్యాలయ భవనం పక్కన ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు.

ఈ కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు అనుకూలంగా విశాలమైన తరగతి గదులు, ర్యాంపులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఫ్యాన్లు, ప్రశాంతమైన వాతావరణం వంటి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన బోధన, శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

అయితే కేంద్రం మండల కేంద్రానికి దూరంగా ఉండడం, విద్యార్థులకు ప్రత్యేక రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల చాలా మంది చిన్నారులు కేంద్రానికి రావడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులను ప్రతిరోజూ అంత దూరం తీసుకురావడం కుటుంబాలకు భారంగా మారిందని చెబుతున్నారు. ఫలితంగా కేంద్రానికి విద్యార్థుల హాజరు చాలా తక్కువగా ఉంటోందని అంటున్నారు.




విద్యార్థులు రాకపోవడంతో అక్కడ విధులు నిర్వహించే ప్రత్యేక ఉపాధ్యాయుడు రోజంతా ఫ్యాన్ కింద కూర్చొని కాలక్షేపం చేసి తిరిగి వెళ్లిపోతున్నారని స్థానికులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కేంద్రం ఖాళీగా ఉండటం బాధాకరమని, ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనం ఆశించిన ప్రయోజనాన్ని అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయడం లేదా రవాణా భత్యం కల్పించడం, అలాగే కేంద్రాన్ని మండల ప్రధాన కేంద్రానికి సమీపంలోని అందుబాటు ప్రాంతానికి మార్చడం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## దేశ విద్యార్థుల జీవితాలతో చేలగాటం ఆడుతున్న



**సీకే న్యూస్ ప్రతినిధి** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలి..........

కుదురుపాక.సురేష్ కుమార్ మావల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు

మావల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి యుత నిరసన కార్యక్రమం చేయడం జరిగింది

ఈరోజు మావల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుదురుపాక.సురేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు దేశ వ్యాప్తంగా నీట్, జీజుజు, లాంటి పోటీ పరీక్షల పేపర్ల లీకేజీపై బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ మరియు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది

నీట్ పరీక్ష పత్రాల లీకేజీని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ శాంతియుత నిరసన కార్యక్రమాలు చేస్తూ యువత పోటీ పరీక్షల్లో పాల్గొంటూ ఉద్యోగాలు కల్పన కోసం కృషి చేస్తుంటే

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు పోటీ పరీక్ష పత్రాలను దేశవ్యాప్తంగా పల్లిలు, బటానీలు అమ్ముకునే చందంగా

యువత జీవితాలతో ఆడుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని

బిజెపి ప్రభుత్వ12సంవత్సరాల కాలంలో 150 సార్లు వివిధ శాఖలకు సంబంధించిన పేపర్ లీకేజీలు జరగడంతో

ఇప్పటివరకు దాదాపు 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది ఈ ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందనీ మావల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుదురుపాక సురేష్ స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మల్యాల.కరుణాకర్ మావల స్థానిక సర్పంచ్ ధర్మపురి.చంద్రశేఖర్ బట్టి సవర్గం సర్పంచ్ మిట్టపల్లి.శ్రీనివాస్ రెడ్డి మావల ఉపసర్పంచ్ కొత్తపెల్లి. అడెల్లు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అయిండ్ల.రంజిత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు భూపెల్లి.శ్రీధర్ మావల మండలం కాంగ్రెస్ కమిటి ఓబీసీ చైర్మన్ గోస్కుర్.రాజేందర్ కాంగ్రెస్ నాయకులు రేండ్ల.రాజన్న, సూరం. మోహన్ ఏరే.గంగన్న,కలగట్టు.గంగన్న పారంకుశం. వెంకటేశ్ , రామెల్లి.గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్--సీపీఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన

**బోథ్, సీకే న్యూస్ ప్రతినిధి జూలై 23:** టీపీసీసీ, డీసీసీ మరియు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదేశాల మేరకు బోథ్ మండల కన్వీనర్ మేరుగు భోజన్న ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఐ నాయకులు మరియు విద్యార్థులతో కలిసి నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా శాంతియుత ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై జరిగిన దాడిని కాంగ్రెస్, సీపీఐ నాయకులు మరియు మిత్రపక్షాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు.



ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సీపీఐ జిల్లా అధ్యక్షుడు భారతల గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు మేరుగు నర్సింహాదాస్, బొడ్డు గంగారెడ్డి, చట్ల ఉమేష్, అచ్యుత్ రెడ్డి, షేక్ అబూద్, షేక్ మొహమ్మద్, కౌసర్, రహిముద్దీన్, యూసుఫ్, షేక్ షాకీర్, బోజ్జ సాయన్న, వినయ్ రెడ్డి, అరుణ్ కుమార్, శమిందర్ రెడ్డి, సున్నపు శ్రీనివాస్, భీమా బుచ్చన్న, శంషుద్దీన్, సన్నీ రెడ్డి, జల్పత్ కాంగ్రెస్ నాయకులు, సీపీఐ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ జలాలు పరాయివే..!

- భూములిచ్చిన రైతుకు నీటి చుక్క కరువు
- ఏన్కూరుకు ప్రాజెక్టు... ప్రయోజనం శూన్యం!




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు జూలై 23 2026:** ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని అధికారులు రైతులను అప్రమత్తం చేస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచిస్తున్నారు. మరోవైపు, గోదావరి జలాలను అందిస్తామని భారీ ఆశలు కల్పించిన సీతారాం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏన్కూరు మండల రైతులకు మాత్రం ఇప్పటికీ ఆశించిన ప్రయోజనం చేకూర్చలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రాజెక్టు నిర్మాణం కోసం మండలంలోని కొన్ని ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూములు కోల్పోయిన రైతులు, నేడు సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగారం పండే మా భూములను ప్రభుత్వానికి ఇచ్చాం... కానీ నేడు మా పొలాలకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదు అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

రైతుల ఆశలు సాగునీటిపైనే ఉన్నా, సీతారాం కాలువ ద్వారా వచ్చే నీటిని వైరా, సత్తుపల్లి, మధిర తదితర ప్రాంతాలకు మళ్లిస్తున్నారని, ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన ఏన్కూరు మండలాన్ని మాత్రం పూర్తిగా విస్మరించారని ఆరోపిస్తున్నారు. తమ ప్రాంతం మీదుగా కాలువ వెళ్లినా, తమ పొలాలకు మాత్రం నీరు అందకపోవడం అన్యాయమని అంటున్నారు.

అంతేకాకుండా కాలువకు పూర్తిగా సీసీ లైనింగ్ నిర్మించడంతో నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేకుండా పోయిందని, దీంతో భూగర్భ జలాలు పెరగలేదని రైతులు చెబుతున్నారు. బోర్లు, బావుల్లో నీటి మట్టం పెరగకపోవడంతో సాగు మరింత కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలువలో ప్రవహించే నీటిని పశువులు తాగేందుకు గానీ, గ్రామాల అవసరాలకు వినియోగించుకునేలా గానీ ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రాజెక్టు తమ ప్రాంతం గుండా వెళ్తున్నా, ప్రయోజనం మాత్రం ఇతర ప్రాంతాలకే పరిమితమైందని విమర్శిస్తున్నారు.

ఇదే సమయంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాలు ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చని అధికారులు హెచ్చరిస్తూ, నీటి లభ్యత తక్కువగా ఉండే పరిస్థితుల్లో జాగ్రత్తగా వ్యవసాయం చేయాలని రైతులకు సూచిస్తున్నారు. అయితే, గోదావరి జలాలను అందించేందుకు నిర్మించిన సీతారాం ప్రాజెక్టు నీరు స్థానిక రైతులకు అందితే ఇలాంటి పరిస్థితులను కొంతవరకు అధిగమించే అవకాశం ఉండేదని రైతులు అభిప్రాయపడుతున్నారు.

ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యేక సాగునీటి ప్రణాళిక రూపొందించాలని, ఏన్కూరు మండల ఆయకట్టు భూములకు వెంటనే సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాలువ వెంట అవసరమైన చోట్ల అవుట్‌లెట్లు, పంపిణీ వ్యవస్థలు ఏర్పాటు చేసి స్థానిక రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

"భూములు మా నుంచి తీసుకున్నారు... నీరు మాత్రం మాకు ఇవ్వలేదు. సీతారాం ప్రాజెక్టు వల్ల ఏన్కూరు రైతులకు కలిగిన ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చింతకాని గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ ను ప్రారంభించిన.

**జిల్లా కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం ధర్మకర్త పెద్ద గౌండ్ల వెంకట్ నారాయణ స్లాబ్ ను నిర్మాణం చేస్తున్న సందర్భంగా పలువురిని ఆహ్వానించడం జరిగినది

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్ గౌడ్ చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్త కొమిని రామారావు ఎస్.కె దస్తగిరి సూత్రపు రాంబాబు శ్రీనివాస రావు అడప కోటేశ్వరరావు కోల శ్రీనివాసరావు నాగార్జున ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు .



# ఉనికిచర్ల గ్రామానికి పట్టణ రూపురేఖలు తెచ్చే బాధ్యత నాది, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి .





**సి కె న్యూస్ జూలై 23 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**
గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని ఉనికిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2కోట్లతో నిర్మించనున్న కుడా వెంచర్ నుండి ఉనికిచర్ల వరకు డబుల్ లైన్ సిసి రోడ్డు నిర్మాణానికి, 50లక్షలతో చేపట్టనున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మరియు 2కోట్లతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అలాగే సుమారు 700మంది మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసింది కాంగ్రేస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రెండేళ్లలోనే 35వేల కోట్లతో 7లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అంటూ ఎన్నో గొప్పలు చెప్పిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉనికిచర్ల గ్రామానికి ఒక్క ఇల్లు అయినా ఇచ్చిందా అని అడిగారు. 1994 ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు ఉనికిచర్ల గ్రామంలో ఎస్సిలకు 70పక్కా ఇల్లు నిర్మాణం చేయించానని అలాగే గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజిలు వంటి అనేక అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. మధ్యలో 20ఏళ్ళు నేను ఎమ్మెల్యేగా లేనని ఈ 20ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న పెద్ద మనుషులు ఎం చేశారో మీకు తెలుసని అన్నారు. మళ్ళీ నేను ఎమ్మెల్యే అయిన ఈ రెండున్నర ఏళ్లలో కోటి 50లక్షలతో అభివృద్ధి పనులు చేశానని ఇవాళ ఒక్క రోజే సుమారు 5కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.
ఓఆర్ఆర్ నుండి ఉనికిచర్ల వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రానేజిల నిర్మాణం చేపట్టానున్నట్లు అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే స్మశాన వాటికలో 50లక్షలతో ప్రహరీ గోడ, బర్నింగ్ ప్లాట్ ఫామ్ తో పాటు బోర్, వాటర్ ట్యాంక్, ప్రధాన రహదారి నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు 6నెలలలో నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే మహిళా కమ్యూనిటీ హాల్ తో గ్రామంలో అవసరమైన ఇతర అభివృద్ధి పనులను సైతం మంజూరు చేస్తానని తెలిపారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని మళ్ళీ కడియం శ్రీహరి వచ్చాకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. పని చేయని వారు ఎవరో, పని చేసే వారు ఎవరో. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని జల్సాలకు, చిల్లర పనులకు వాడుకున్నది ఎవరో. నిజాయితీగా ప్రజల కోసం పని చేసే వారు ఎవరో ప్రజలు గమనించాలని కోరారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అధికారులు, హౌసింగ్ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, మాజీ కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా మేముంటాం..

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- షాద్ నగర్ పట్టణ కూడలిలో విద్యార్థుల ధర్నాకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతు



**షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జులై 23**
షాద్ నగర్ పట్టణ కూడలిలో నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలు బలి అయ్యాయని, 22 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయినా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు అండగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే విద్యార్థులపై లాఠీలు విసరడమే కాకుండా, రాహుల్ గాంధీని కూడా గాయపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చించేందుకు రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్న ప్రభుత్వం ముందుకు రావడంలేదని అన్నారు. ఇప్పటిదాకా గాంధేయ మార్గంలోనే ఆందోళన చేశామని, ప్రభుత్వం దిగి రాకుంటే పార్లమెంటును ముట్టడించడానికి కూడా తాము సిద్ధమే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఒక అసమర్థ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉన్న ఏ దేశంలో ప్రజాస్వామ్య విరుద్ధంగా ఇలా ప్రభుత్వాన్ని కొనసాగించడం దారుణమని అన్నారు. అందుకే ప్రభుత్వంతో విసిగి వేసారిన విద్యార్థులు ఆందోళనకు దిగారని, వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుందని, వారికి సమాధానం దొరకేదాకా తాము బాసటగా ఉంటామని వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను లాఠీలతో కొట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలలో తప్పులు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేశారని, కేవలం రైలు ప్రమాదం జరిగినందుకే నైతిక బాధ్యత వహిస్తూ లాల్ బహదూర్ శాస్త్రి లాంటివాళ్ళు రాజీనామాలు చేశారని గుర్తు చేశారు. అలాంటిది విద్యార్థులకు ఇంత అన్యాయం జరుగుతున్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తే ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకోమని, పోరాటమే మార్గంగా ముందుకు సాగుతామని ఆయన హెచ్చరించారు.

## ఏలినో అవగాహన సదస్సు నిర్వహణ.

- ఏలినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి -- రైతులకు సర్పంచ్ చాపలమడుగు వీరబాబు సూచన.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఏలినో అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి కార్తీక్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏలినో ప్రభావం కారణంగా జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీంతో భూగర్భ జలాల మట్టం తగ్గిపోయే ప్రమాదం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బోరు నీటిపై ఆధారపడే వరి పంటతో పాటు చెరువుల కింద ఉన్న పొలాల్లో కూడా వరి సాగు చేయవద్దని రైతులకు సూచించారు. అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పెసర, మినుము, కంది, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేస్తే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బండి రామారావు, బండి యాకోబు, గోదా ప్రసాదు, గోదా రాధమ్మ, గోదా శీను, చింతల రామారావు, మడిపల్లి మంగరావు,రైతులు, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులని జీవిత నైపుణ్యాలుగా చూడాలి

- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు
- ప్రజల హక్కులను నెలరాస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాలి
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్
- ఢిల్లీలో రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల అరెస్టులు అప్రజాస్వామికం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
- రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ కొత్తూరు మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న బీజేపీ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటేనే రాజీనామా చేయాలి



**షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జులై 23 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్న పత్రం లీకేజ్ వ్యవహారంపై పరీక్ష పేపర్ లీకేజ్‌తో పాటు దేశవ్యాప్తంగా జరిగిన పలు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీల వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,విద్యార్థుల న్యాయమైన హక్కులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసిన ఏఐసీసీ నాయకులు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ కొత్తూరు మున్సిపాలిటీ మరియు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ భవిష్యత్తైన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన పేపర్ లీకేజీ ఘటనలు అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పరీక్షల పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే,పేపర్ లీకేజీల కారణంగా వారి శ్రమ వృథా అవుతోందని అన్నారు.విద్యార్థులకు న్యాయం చేయాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని,ఆ హక్కును కాలరాస్తూ కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం,అరెస్టులు చేయడం బీజేపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని,పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని,పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమొని దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జనార్దన్ చారి, కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,పీర్లగూడెం మహేష్ గౌడ్, ఎస్బి పల్లి సురేష్,భరత్, పాశం కృష్ణ,ఎస్కే కాజా,చిలకమర్రి నరసింహ,జగన్,విజయపాల్ రెడ్డి,కూన శివకుమార్ గౌడ్,చింత సాయి తేజశ్వర్,పెంటయ్య,నరసింహ గౌడ్,బాలరాజు,రాజు,శివ, లక్ష్మయ్య,తిగాపురం ఆంజనేయులు,సుమన్,అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చీటికి మాటికి కరెంటు కొరత.. మండల ప్రజల ఆగ్రహం

- "సమాచారం నిల్.! విద్యుత్ కోత ఫుల్.."
- "నేటి ప్రభుత్వ విద్యుత్ కోతతో" నాటి ప్రభుత్వ విద్యుత్ సరఫరా తలంపు."
- "మండల అధికారి నిర్లక్ష్య లోపమా.?"
- "సాంకేతిక ప్రభావాలే కారణమా.!"
- "అసలే వర్షాకాలం పంచాయతీ శాఖ అశ్రద్ధకు, వంతు పలుకుతున్న విద్యుత్ కేంద్రాలు"
- "గుడ్డు వచ్చాక గూడు వెతుకుతున్న విద్యుత్ శాఖ అధికారులు."
- "ఇష్ట రాజ్య విద్యుత్ కోతను ఖండిస్తున్న మండల వినియోగదారులు."



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."**వెంకటాపురం మండలం పలు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు కరెంటు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో గృహ వినియోగదారులతో పాటు రైతులు, వ్యాపారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు...పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి సరఫరా, చిన్న పరిశ్రమలు, వ్యాపార కార్యకలాపాలు కూడా ప్రభావితమవుతున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంటున్నారు...ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం మారుమూల ప్రాంతం కావడంతో పూర్తిగా జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపల వల్లే మండల విద్యుత్ అధికారులు విద్యుత్ కోత ఆంక్షలు పెడచెవిన పెడుతున్నారు అనే ఆరోపణలు వెలుగు చూస్తున్న.. అంతేకాకుండా విద్యుత్ అంతరాయాలకు గల అసలు కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యమా? లేక సాంకేతిక లోపాల వల్ల తలెత్తుతున్న సమస్యా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమస్యలు తలెత్తిన తర్వాతే అధికారులు స్పందిస్తున్నారని, ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శిస్తున్నారు..ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ కోతలు విధించడం సరికాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యుత్ సరఫరాను వెంటనే సాధారణ స్థితికి తీసుకురావడంతో పాటు, తరచూ జరుగుతున్న కోతలకు గల కారణాలను వెల్లడించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు..

## తెలంగాణ ఉద్యమ కళాకారుల త్యాగాలకు న్యాయం చేయాలి -- ఉద్యోగాలతో గౌరవం కల్పించాలి

**తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి**

**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** గరిడేపల్లి మండలం కేంద్రంలో కోట వీరస్వామి జిల్లా అధ్యక్షులు పత్రికా ముఖంగా మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో వేలాది మంది కళాకారులు తమ పాటలు, ఆటలు, నాటికలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, డప్పు వాయిద్యాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. "తెలంగాణ వస్తే మా బతుకులు మారతాయి, మా కళకు గౌరవం వస్తుంది" అనే ఆశతో ఎంతో మంది తమ చదువులను మధ్యలోనే వదిలేశారు. తల్లిదండ్రులను, కుటుంబాలను విడిచి ఉద్యమమే జీవితంగా భావించి ప్రజల్లో తిరిగారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ త్యాగాలకు తగిన గుర్తింపు, ఉపాధి, గౌరవం లభిస్తుందని ఆశించిన ఉద్యమ కళాకారుల కలలు నెరవేరలేదు. గత పదేళ్లలో ఎంతో మంది కళాకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తినడానికి తిండి లేక, ఉండడానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించలేని పరిస్థితికి చేరుకున్నారు. బయటకు వెళితే "నమస్తే అన్నా" అంటూ గౌరవించే వారు ఎందరో ఉన్నా, ఇంటికి వెళ్లిన తర్వాత భార్యా పిల్లల బాధలను చూసి కన్నీరు పెట్టుకునే పరిస్థితి అనేక మంది ఉద్యమ కళాకారులది.తెలంగాణ ఉద్యమ విజయానికి కళాకారుల పాత్ర ఎంతో గొప్పది. వారి పాటలు ఉద్యమానికి ఊపిరి పోశాయి. అలాంటి కళాకారులు నేడు ఉపాధి కోసం ఎదురుచూడడం బాధాకరం. వారి త్యాగాలను గుర్తించడం అంటే కేవలం సన్మానాలు చేయడం కాదు, వారి జీవితాలకు భరోసా కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని అందువల్ల తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కళాకారుల



సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, అర్హులైన ఉద్యమ కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేదా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము . సంక్షేమ పథకాలు, గృహ వసతి, ఆరోగ్య భద్రత, నెలవారీ ఆర్థిక సహాయం వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలిని . తెలియజేశారు ఉద్యమంలో తమ యవ్వనాన్ని అంకితం చేసిన కళాకారులకు న్యాయం జరిగితేనే తెలంగాణ ఆత్మ నిజమైన అర్థంలో సాకారమవుతుంది. ఉద్యమ త్యాగాలకు గౌరవం చెల్లించే సమయం ఇదే. తెలంగాణ కోసం పాడిన గొంతులు నేడు ఆకలితో మౌనంగా ఉండకూడదు. వారి జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేని వారు మాట్లాడారు

## ఉప సర్పంచ్ ను పరామర్శించిన, మండల ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షులు రఫీ



**జూలై 23 సీ కే న్యూస్ చేగుంట :** అనంత సాగర్ గ్రామ ఉపసర్పంచ్ చిక్కుడు స్వామి, తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని, గురువారం నాడు అనంతసాగర్ గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మెహమ్మద్ రఫీ, ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి, ఉప సర్పంచ్ కి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు, ఈ కార్యక్రమం లొ చిక్కుడు మహేష్, ముజ్జమిల్, సబ్బని శ్రవణ్, రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులపై దాడి ఘటనపై సుప్రీంకోర్టు స్పందించాలి,

- నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి
- అక్రమ కేసుల నుంచి విద్యార్థులను రక్షించాలి,
- కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు,
- అడ్వకేట్ నర్సింగ్ విమర్శ,



**షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి,జులై 23:**ఢిల్లీలో విద్యార్థులు శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంపై జరిగిన దాడి ఘటనపై దేశ అత్యున్నత న్యాయస్థానం వెంటనే స్పందించాలని అడ్వకేట్ నర్సింగ్ డిమాండ్ చేశారు విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై దాడి చేయడం అమానుషమని ఆయన తీవ్రంగా ఖండించారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సమగ్రత ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటున్నాయని ఆయన ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం నుంచి తమకు అనుకూలంగా లేని రాష్ట్ర ప్రభుత్వాలను కుటిల రాజకీయ ఎత్తుగడలతో అస్థిరపరిచే వరకు అనేక అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు

దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదని అన్నారు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నిట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు పరీక్షల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కారం చూపాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు దేశంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజల స్వేచ్ఛ హక్కులు పూర్తిగా హరించుకుపోయే ప్రమాదం ఉందని అడ్వకేట్ నర్సింగ్ హెచ్చరించారు మేధావుల మౌనం ప్రమాదకరం అనే నానుడి నిజమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా దేశ అత్యున్నత న్యాయస్థానం స్పందించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని కోరారు లేనిపక్షంలో దేశ సమగ్రతకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని బీజేపీ అరాచక పాలన సాగిస్తోందని ఆయన విమర్శించారు.

## ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామకంలో అక్రమాలు

- అర్హత లేని వారికి ఉద్యోగలిచ్చారు....
- విచారణ జరిపి న్యాయం చేయాల
- దగ్గుబాటి సామ్రాజ్యం




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఖమ్మం, జూలై 23 :**
చింతకాని మండలం వందనం గ్రామంలో జరిగిన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆ గ్రామానికి చెందినాఫ్ దగ్గుబాటి సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలు ఉన్నప్పటికీ తనను పక్కనపెట్టి, అర్హత లేని, తక్కువ అర్హతలు కలిగిన ఇతర వ్యక్తులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆమె ఆరోపించారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సామ్రాజ్యం మాట్లాడుతూ ఉద్యోగాల ఎంపిక విషయంలో గ్రామ అధికార పార్టీ నాయకులు, సంబంధిత ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వ్యవహరించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ పేరుతో అభ్యర్థులను రోజుల తరబడి కాలయాపన చేయించి, చివరకు నిబంధనలకు అనుగుణంగా ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం ఒక నిమిషం పాటు ఇంటర్వ్యూ నిర్వహించి, అభ్యర్థుల అర్హతలు, విద్యార్హతలు, అనుభవాన్ని సరిగా పరిశీలించకుండా ఉద్యోగాలకు ఎలా ఎంపిక చేశారని ఆమె ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ కనీస అర్హతగా ఉన్నప్పటికీ, దానికంటే ఎక్కువ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులను పక్కనపెట్టి, స్థానిక నాయకులకు నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ నియామకాల విషయంలో డబ్బులు చేతులు మారినట్లు తమకు అనుమానంగా ఉందన్నారు. ఉద్యోగాల నియామకానికి సంబంధించిన దరఖాస్తులు, అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూ ప్రక్రియ, ఎంపిక జాబితా, అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన విచారణ జరపాలి. నాకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలి. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా మళ్లీ పరిశీలించాలి" అంటూ డిమాండ్ చేశారు..

# వర్షాభావం వస్తే ప్రత్యామ్నాయ పంటలే మేలు,

- ఫరూక్‌నగర్‌లో వానాకాలం--2026 అత్యవసర పంట ప్రణాళికపై మండల స్థాయి సమావేశం,
- తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుకు రైతులకు అధికారుల సూచనలు,




**,షాద్ నగర్ నియోజకవర్గ సి.కే న్యూస్ ప్రతినిధి, జులై 23:**ప్రభుత్వ ఆదేశాల మేరకు వానాకాలం--2026 అత్యవసర (కాంటింజెన్సీ) పంట ప్రణాళికపై రైతులు సర్పంచులు ప్రజాప్రతినిధులు మండల గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించేందుకు గురువారం ఫరూక్‌నగర్ మండలంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే రైతులు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగు తేమ సంరక్షణ చర్యలు ఎరువుల యాజమాన్యం పురుగులు--తెగుళ్ల నివారణపై పలు సూచనలు చేశారు 31 జూలై నుంచి 15 ఆగస్టు 2026 వరకు వర్షపాతం తక్కువగా నమోదయ్యే పరిస్థితుల్లో రైతులు తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని సూచించారు ఇంకా విత్తని భూముల్లో కనీసం 50--75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు వేయాలని తెలిపారు కంది,పెసర,మినుము, అలసందబిజొన్న, సజ్జ,కొర్ర, రాగి నువ్వులు ఆముదం వంటి స్వల్పకాలిక తక్కువ నీటి అవసరమున్న పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు మొక్కజొన్న పంటకు తేమ కొరత ఉంటే కొత్తగా విత్తడం నివారించాలని ఇప్పటికే సాగులో ఉన్న పంటల్లో కలుపు నివారణ తగిన తేమ ఉన్నప్పుడు మాత్రమే యూరియా పైపూత మల్చింగ్ వంటి చర్యలు చేపట్టాలని సూచించారు ఫాల్ ఆర్మీవార్మ్ ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి సాగు చేపట్టాలని నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పప్పుధాన్యాలు చిరుధాన్యాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలని సూచించారు పత్తి పంటలో గ్యాప్ ఫిల్లింగ్ పూర్తి చేయడంతో పాటు కలుపు నివారణ చేపట్టాలని తెల్లదోమ తామర పురుగు జాసిడ్ వంటి పురుగుల ఉధృతిని పర్యవేక్షించాలని తెలిపారు తేమ కొరత ఉన్న సమయంలో అధిక నత్రజని ఎరువులు వినియోగించరాదని సూచించారు పప్పుధాన్యాల్లో విత్తన శుద్ధి చేసి విత్తడంతో పాటు రైజోబియం పీఎస్‌బీ వంటి జీవ ఎరువులను వినియోగించాలని తెలిపారు వర్షాభావ పరిస్థితుల్లో నేలలో తేమను సంరక్షించేందుకు అంతర దుక్కులు, కలుపు నివారణ,మల్చింగ్,ఫార్మ్ పాండ్లు,చెక్‌బండ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. నేల పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని తేమ ఉన్నప్పుడు మాత్రమే యూరియా వేయాలని జీవ మరియు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని తెలిపారు పంటలను వారానికి కనీసం రెండుసార్లు పరిశీలిస్తూ ఆర్థిక నష్టం స్థాయి దాటిన తర్వాతే పురుగుమందులు వినియోగించాలని సూచించారు

ఆగస్టు 15 నాటికి వర్షాలు సాధారణ స్థాయికి రాకపోతే వరి మొక్కజొన్న కొత్తగా సాగు చేయకుండా కంది ఆముదం,సజ్జ,జొన్న,కొర్ర వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని తెలిపారు పశుగ్రాసం కోసం ఫోడర్ జొన్న లేదా మల్టీకట్ పశుగ్రాస పంటలను సాగు చేయాలని సూచించారు వర్షాలు మెరుగుపడితే స్వల్పకాలిక వరి రకాలు స్వల్పకాలిక పప్పుధాన్యాలను సాగు చేసుకోవచ్చని పైపూత ఎరువులను తేమను బట్టి దశలవారీగా వేయాలని తెలిపారు రైతులు వ్యవసాయ శాఖ అందించే తాజా వాతావరణ సూచనలను నిరంతరం గమనిస్తూ వ్యవసాయ అధికారుల సలహాల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు వర్షాభావ పరిస్థితుల్లో నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు ఈ సమావేశంలో ఎంపీడీవో, హెచ్‌ఓ, ఏపీవో, డీఈ, ఏఈ, ఏపీఎం, వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## నందిగామ మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వీరబాబు



**షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి జులై 23 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో నందిగామ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా వీరబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ వీరబాబు మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు కట్టుబడి పనిచేస్తామని, నేరాల నియంత్రణతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.

ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ఏదైనా సమస్యలు లేదా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## సాంప్రదాయాల పరిరక్షణకు స్వామి వివేకానంద పాఠశాల కృషి




- ఆషాఢ మాసం సందర్భంగా స్వామి వివేకానంద పాఠశాలలో గోరింటాకు వేడుక
- సాంప్రదాయాలకు ప్రాధాన్యం.. విద్యార్థినులకు గోరింటాకు విశిష్టతపై అవగాహన
- భారతీయ సంస్కృతి,ఆరోగ్య పరిరక్షణలో గోరింటాకు ప్రత్యేకత
- స్వామి వివేకానంద పాఠశాల....ప్రిన్సిపాల్ పి.జయంతి

**సి కే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి జూలై 23 :**ఆషాఢ మాసం సందర్భంగా స్వామి వివేకానంద పాఠశాలలో గురువారం సాంప్రదాయబద్ధంగా గోరింటాకు వేడుకను నిర్వహించారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థినులకు గోరింటాకు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ పి.జయంతి మాట్లాడుతూ....ఆషాఢ మాసంలో ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా వస్తున్న భారతీయ సాంప్రదాయమని తెలిపారు.వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా శరీరంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంటుందని,గోరింటాకు సహజసిద్ధమైన చల్లదనాన్ని అందించి శరీరానికి ఉపశమనం కలిగిస్తుందని వివరించారు.అలాగే గోరింటాకు చర్మానికి మేలు చేయడమే కాకుండా సూక్ష్మక్రిములు, కీటకాల ప్రభావం నుంచి రక్షణ కల్పించడంలో కూడా ఉపయోగపడుతుందని చెప్పారు.సాంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను విద్యార్థులు తెలుసుకుని వాటిని ఆచరించాలని సూచించారు.స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులకు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల బాధ్యతేనని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవాన్ని, సాంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాధ, నిర్మల, కల్పన, అప్సాన, సునీత, వెంకటలక్ష్మి, అంజలి, హరి సుధన్ రెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి: ఏఐవైఎఫ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 23:** వామపక్ష విద్యార్థి సంఘాలు రేపు చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధనపల్లి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కిరేణి అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలని ఖండించారు. ఈ ఘటనపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. వరుస వైఫల్యాలు ఎదుర్కొంటున్న జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి, విశ్వసనీయమైన కొత్త పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నారపొంగు ఏసు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌కు కనగాల చైతన్య రాజీనామా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 23,**
కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కనగాల చైతన్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీని నమ్ముకుని కష్టపడిన అసలైన నాయకులు, కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని ఆమె ఆరోపించారు. ఇటీవల భద్రాచలం నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు పార్టీలో పెత్తనం చెలాయిస్తూ పదవులు అనుభవిస్తుండగా, పార్టీ కోసం ఎన్నేళ్లుగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభించడం లేదని విమర్శించారు.

గత రెండేళ్లుగా ఈ పరిస్థితులతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, దీంతో ఎనిమిదేళ్లుగా కొనసాగిన పార్టీ అనుబంధాన్ని ముగిస్తూ రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించి పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే నియోజకవర్గంలో పార్టీ ఉనికి దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఇప్పటివరకు తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ వృత్తి విద్య పై శిక్షణ పొందుతున్న విద్యార్థులు..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రొఫెసర్ జయశంకర్ ఆదిలాబాద్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ వృత్తి విద్యపై విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. గురువారం చించోలి -బి గ్రామపంచాయతీలో వృత్తి విద్యలో భాగంగా రైతులకు శిక్షణ పొందుతున్న విద్యార్థులుచే సర్పంచ్ సాయన్న, ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు ఈ శిక్షణలో చింతకాని మండల వందనం గ్రామానికి చెందిన ఎల్. ప్రత్యూష శిక్షణ పొందుతున్నట్లు తెలిపింది. ఈ సమావేశం లో ఉప సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో కార్యక్రమం విజయవంతం చేశారు

# తపస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

- ఆగస్టు 1న హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలి
- విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం
- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల బస్వరాజ్



పెద్దేముల్,జూలై 23 సి కే న్యూస్ విద్యారంగం, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల బస్వరాజ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం తాండూరు పట్టణంలోని తపస్ కార్యాలయంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాజుల బస్వరాజ్ మాట్లాడుతూ...విద్యారంగానికి సంబంధించిన అనేక సమస్యలు చాలా కాలంగా అపరిష్కృతంగానే ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆగస్టు 1న మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించడమే ఈ మహాధర్నా ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తపస్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం, నియోజకవర్గ కన్వీనర్ చంద్రశేఖర్, యాలాల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పెద్దేముల్ మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అనిల్, బషీరాబాద్ మండల అధ్యక్షుడు వీరేశం, తాండూరు మండల అధ్యక్షుడు రవికుమార్, ఎం. శ్రీనివాస్, రాజు, కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూ సర్వే సేవలు అందించాలి

- లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిబద్ధతతో విధులు నిర్వహించాలి: అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు
- కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అర్హులైన అభ్యర్థులకు ల్యాండ్ సర్వే లైసెన్స్ పత్రాల ప్రదానం
- నేరడిగొండ మండలం నుంచి ముగ్గురికి అవకాశం



నేరడిగొండ: సి కే న్యూస్
జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, నాణ్యమైన భూ సర్వే సేవలు అందించేందుకు లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిబద్ధతతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు సూచించారు. భూ సర్వేలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఖచ్చితత్వంతో నిర్వహించాలని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం సర్వే, సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) ప్రభాకర్ రెండేళ్ల కాలపరిమితి గల అధికారిక ల్యాండ్ సర్వే లైసెన్స్ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు మాట్లాడుతూ, భూ సర్వేయర్లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నిష్పాక్షికంగా, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా సర్వేలు నిర్వహించాలని, భూ సరిహద్దు వివాదాల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాలని కోరారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 13 మంది అభ్యర్థులకు ల్యాండ్ సర్వే లైసెన్సులు మంజూరు కాగా, వారిలో నేరడిగొండ మండలం నుంచి ముగ్గురు యువకులు ఎంపిక కావడం విశేషం. దర్బా తండాకు చెందిన ఆడే మహిపాల్ (లైసెన్స్ నం. ూణదీ-111/2026), నేరడిగొండకు చెందిన ఆడే సాయికిరణ్ (లైసెన్స్ నం. ూణదీ-112/2026), బోరిగాం గ్రామానికి చెందిన రాథోడ్ సందీప్ (లైసెన్స్ నం. ూణదీ-113/2026) లైసెన్సులు అందుకున్నారు. అదేవిధంగా ఉట్నూర్ శివాజీనగర్‌కు చెందిన పెంట శ్రీనివాస్ (ూణదీ-110/2026), గుడిహత్నూర్ మండలం వైజాపూర్‌కు చెందిన మునేసుల అనూష (ూణదీ-114/2026), నార్నూర్‌కు చెందిన ముబషీర్ ఖాన్ (ూణదీ-115/2026), ఆదిలాబాద్‌కు చెందిన ఉమర్ ఆలం (ూణదీ-116/2026), మహాలక్ష్మివాడకు చెందిన సకారపు శుభం (ూణదీ-117/2026), ఇంద్రవెల్లి మండలం వాడ్గాం గ్రామానికి చెందిన పెందూర్ ఓంకార్ (ూణదీ-118/2026), దొంగగాం గ్రామానికి చెందిన కోవా భగవాంజీ (ూణదీ-119/2026), ఇచ్చోడ మండలం విద్యారణ్యనగర్ కాలనీకి చెందిన ఘోద్కే మహేశ్వర్ (ూణదీ-120/2026), బజార్‌హత్నూర్ మండలం కండ్లి గ్రామానికి చెందిన మడావి శ్రావణ్ కుమార్ (ూణదీ-121/2026), తీర్పెల్లికి చెందిన జోగు శివ సాయి (ూణదీ-122/2026) కూడా లైసెన్సులు అందుకున్నారు.

లైసెన్స్ పత్రాలు అందుకున్న అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన భూ సర్వే సేవలు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేస్తామని వారు తెలిపారు.

## బత్తులపల్లిలో ఘనంగా వీ+చీ=జు+ూ వన మహోత్సవం



మహబూబాబాద్ జిల్లా::: కొత్తగూడ మండలం బత్తులపల్లి గ్రామపంచాయతీలో వీ+చీ=జు+ూ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఈసం పుష్ప మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూనెం శ్రావణ్ కుమార్, మేటు ఈసం వెంకన్న, నర్సరీ వాచర్ ఈసం పుల్లమ్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# సాంకేతిక విజ్ఞానంతో విద్యార్థుల్లో అభ్యసన ఆసక్తిని పెంపొందించాలి

- సమగ్ర సేవాకాల ఉపాధ్యాయ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక అవగాహన
- తరగతి గదిలో వినూత్న బోధనా విధానాలపై దృష్టి
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపే ఉపాధ్యాయుల లక్ష్యం
- పెద్దేముల్ మండల ఎంఈఓ, కోర్స్ డైరెక్టర్ నర్సింగ్ రావు



సి కే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి జూలై 23: మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాబోధనలో సమర్థవంతంగా వినియోగించాలని పెద్దేముల్ మండల ఎంఈఓ,కోర్స్ డైరెక్టర్ నర్సింగ్ రావు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న "సమగ్ర సేవాకాల ఉపాధ్యాయ శిక్షణ" (×త్వస్త్రతీఫ్వం అఅ-ఒవతీజఅఎవ ఎముఎష్టవతీ ఎతీఱఅఅఅస్త్ర-××ఱు) 2వ స్పెల్ మొదటి రోజు ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ఉపాధ్యాయులను ఉద్దేశించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. మొదటి రోజు నిర్వహించిన శిక్షణలో విద్యార్థుల అభ్యసన స్థాయిలు, ఫ్లీచీ (ఫౌండేషనల్ లిటరెసి అండ్ న్యూమరెసి) అమలు మార్గదర్శకాలు, రిమీడియేషన్, కమ్యూనికేటివ్ టీచింగ్, భాషా మరియు గణిత బోధనలో నూతన పద్ధతులపై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మండల ఎంఈఓ,కోర్స్ డైరెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థిలో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా బోధన సాగాలని సూచించారు. అందుకోసం ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త బోధనా విధానాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని తరగతి గదిలో వినియోగించాలన్నారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో తరగతివారీ బోధనా ప్రణాళికలు, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన, విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించే పద్ధతులు, డిజిటల్ బోధన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయులు జీవితాంతం విద్యార్థులుగానే ఉంటూ కొత్త విషయాలను నేర్చుకోవాలని, బోధనలో వినూత్న పద్ధతులను అవలంబించాలని సూచించారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి అక్కమాదేవి, పెద్దేముల్ కాంప్లెక్స్ హెచ్ఎం సునీత,ఎంఆర్పీలు గంజి బందెప్ప (గణితం ),రాఘవేందర్ (తెలుగు ), శోభన్ బాబు (ఇంగ్లీష్ ), నర్సిరెడ్డి (జనరల్ ), ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా..

**బిజెపి చేసిన హింసకాండ కు వ్యతిరేకంగా నేడు ఐజలో భారీ నిరసన.**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : టిపిసిసి ఆదేశానుసారం ,ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ూూ సంపత్ కుమార్ సూచన మేరకు ఈరోజు ఐజ పట్టణంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి...విద్యార్థులపై చేసిన హింసకాండను నిరసిస్తూ.. రాహుల్ గాంధీ కి మద్దతుగా నిరసన కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు జయన్న ఆధ్వర్యంలో చేపట్టారు.

22 లక్షల మంది విద్యార్థులు రాసిన నీటి పేపర్ను బిజెపి పాలిత ప్రాంతాల్లో లీకేజీ లకి పాల్పడి విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన బిజెపి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని. ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఇందుకు బాధ్యత వహించాలని పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు.

బిజెపి ప్రభుత్వం విద్యార్థులపై చేసిన హింసకాండ కు స్పందిస్తూ ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ గారిని నడిరోడ్డుపై బిజెపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోఆర్డినేటర్ నల్లా రెడ్డి , అబ్జర్వర్ గా మాజీ మార్కెట్ గద్వాల్ చైర్మన్ రామేశ్వరమ్మ, పీసీసీ వైస్ చైర్మన్ కురుమన్న ,మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ,సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు,, మాజీ మార్కెట్ గద్వాల్ చైర్మన్ రామేశ్వరమ్మ, డిసిసి వైస్ చైర్మన్ కురుమన్న,పట్టణ కౌన్సిలర్లు మద్దిలేటి, సులోచనమ్మ ,మైనర్ బాబు , మహబూబ్పాషా, సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్, భూంపురం నరసింహారెడ్డి , ఉప్పల తిమ్మారెడ్డి,దేవేంద్ర ,దేవరాజు, రాణమ్మ , హనుమన్న ఉప్పల తిప్పన్న , రఘుగౌడ్ ,వీరేష్ ,తాండ్రపాడు ఉప సర్పంచ్ మహేష్,రవీందర్ ,గాల్ రెడ్డి , లాల్ గౌడ్ , బసవరాజు లక్ష్మన్న ,పాండు, షాలు, సర్పంచులు ,మాజీ సర్పంచులు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీ-చార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసన.

**చీూఖ× తెలంగాణ,ూఖీ×,ూ×ూఖీ౹ూణూఖ, , ఖూఖీ× తదితర వామపక్ష విద్యార్థి సంఘాలతో కలిసి, జూలై 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు చీూఖ× జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పిలుపునిచ్చారు....**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
కేంద్ర ప్రభుత్వం వల్ల విద్య వ్యవస్థ లో జరుగుతున్న అవకతవకలను నిరసిస్తూ చీూఖ× మరియు అన్ని విద్యార్థి సంఘాలు ఈ క్రింది డిమాండ్లను చేయడం జరిగింది.
బాధ్యతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి....
నీట్ పరీక్ష నిర్వహణలో విఫలమైన చీూాను వెంటనే రద్దు చేయాలి,...
ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి....
విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలి....
కావున మన మన గద్వాల్ జిల్లా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు, నాయకులు, ప్రజాస్వామ్యవాదులు ఈ రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు...

# గుంతల పూడ్చివేత

**వెంటనే స్పందించిన సర్పంచ్,**
**కృతజ్ఞతలు తెలిపిన, ప్రిన్సిపల్ చంద్రకళ**





జూలై 23 సీ కే న్యూస్ చేగుంట : చేగుంట మండల కేంద్రంలోని మెదల్ పాఠశాల రహదారిపై ఏర్పడిన గుంతలను చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ విషయం తెలుసుకునీ వెంటనే స్పందించి గుంతల పూడ్చివేత, వర్షాలతో రహదారి దెబ్బతిని విద్యార్థులకు రాకపోకలు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని పాఠశాల వర్గాలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సర్పంచ్ డాక్టర్లతో మట్టి పోయించి రహదారిని అందుబాటులోకి తెచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రగు సతీష్, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది తలారి లింగం పాల్గొన్నారు,

# సర్ ఫామ్ ఇంటింటి సర్వే బిఎల్ఓ : బిఎల్ఏ తో

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్,





సి కే న్యూస్ :రాష్ట్రం లో చేపడుతున్న సర్ ప్రక్రియ కార్యక్రమం లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట బి ఎల్ ఓ మరియు బి ఎల్ ఏ లతో కలిసి పక్రియను పరిశీలించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ వారు మాట్లాడుతూ చేగుంట పట్టణ పరిధిలో వివిధ పారిశ్రామ కంపెనీలు ఉన్నందున దాదాపు వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానికంగా సుమారు 5600 ఓట్లు ఉన్నందున మిగిలిన బయటి ఓటర్ల సుమారు 600 ఓట్లు పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి ఓటర్ కి తమ సర్ ఫారం ను అందించే కార్యక్రమన్నీ బిఎల్ఓ మరియు బిఎల్ఏ లు కలిసి సర్ కార్యక్రమాన్ని చేస్తున్నారు.
ముఖ్య విషయం సమయం తక్కువ ఉన్నందున ప్రతి ఓటరు తన ఓట్ హక్కు పొందేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు,

## పాతర్లపాడు గ్రామంలో రైతులకు ఎల్ ని నో ప్రభావం వర్ష బావ

- పరిస్థితులు పంటలు ఎంపిక నీటి వినియోగంలోఅవగాహన సదస్సు నిర్వహించిన
- వ్యవసాయ అధికారి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండలం పరిధి లో పాతర్లపాడు గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, పంటల ఎంపిక, నీటి వినియోగంలో జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రత్యేక రైతు అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది.
వ్యవసాయ అధికారి (ూూ) మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పాల్గొన్న రైతులకు ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, నీటి పొదుపు విధానాలపై విలువైన సూచనలు అందించబడినవి.
సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ రైతులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.లి

# బాల కార్మికులను పనిలో పెట్టుకునేవారిపై కఠిన చర్యలు:జిల్లా ఎస్పీ



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల:-జోగుళాంబ గద్వాల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమం పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రత్యేక పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాలతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖతదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తించిన బాలబాలికలను షెల్టర్ హోమ్‌లకు తరలిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని, 14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తామని తెలిపారు. బాలల భవిష్యత్తు పరిరక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్--12 లో 2026 జూలై 22 నాటికి జిల్లాలో పురోగతి: మొత్తం రక్షించిన చిన్నారులు -- 85 మంది (బాలురు 81, బాలికలు 4), రాష్ట్రానికి చెందిన పిల్లలు -- 67 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు -- 18 మంది, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు -- 24. ఈ గణాంకాలు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతూ గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డీసీఆర్‌బీ సీఐ టాటా బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు, డీడబ్ల్యూఓ శాఖ అధికారి సునంద, డీసీపీఓ శాఖ నుంచి నరసింహనాయుడు, ఆర్డీఓ కార్యాలయం నుంచి డి.టి. విమోచన, డీఈఓ కార్యాలయం నుంచి జీసీడీఓ కర్రెప్ప, డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జి. రాజు, డీఎల్ఓ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098 కోఆర్డినేటర్ శివలీల, ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్సైలు ఆర్. శేఖర్, సురేష్, డీసీఆర్‌బీ ఎస్సై సుకూర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెల్ల చెరువు చౌరస్తా వద్ద మురుగునీరు నిల్వ -- ప్రజలకు తీవ్ర ఇబ్బందులు....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల పట్టణంలోని మెల్ల చెరువు చౌరస్తా నుంచి మెల్ల చెరువు,పిల్లిగుండ్ల కాలనీకి వెళ్లే రహదారిపై మురుగునీరు నిల్వ ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీటితో పాటు మురుగునీరు కూడా అక్కడే నిలిచిపోవడంతో రాకపోకలు దాదాపు అంతరాయం కలిగే పరిస్థితి ఏర్పడింది.ముఖ్యంగా పిల్లిగుండ్ల కాలనీకి చెందిన పాదచారులు,వృద్ధులు,మహిళలు,విద్యార్థులు పట్టణానికి వెళ్లి రావడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సైతం సురక్షితంగా నడిచే మార్గం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు మురుగునీటిలో జారి పడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ పరిస్థితి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి నిల్వ ఉన్న మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాచర్ల జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం అస్తవ్యస్తం:

ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు...

సి కె న్యూస్ ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరు పూర్తిగా ధారణంగా మారింది. పాఠశాలలో వండుతున్న అన్నం ఏమాత్రం నాణ్యతగా లేకపోవడంతో విద్యార్థులు ఆ భోజనాన్ని తినలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన సన్న బియ్యం భోజనం అందించాల్సి ఉండగా, ఇక్కడ వండుతున్న అన్నం ముందుగా, సరిగా ఉడకకుండా ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీధి లేని పరిస్థితుల్లో చాలామంది విద్యార్థులు ఆకలితో అలమట్టించలేక, ప్రతిరోజు తమ ఇళ్ల నుంచే భోజనం (క్యారియర్లు) తెచ్చుకుని తింటున్నారు.

సర్పంచ్ ఆకస్మిక తనికి... హెచ్చరిక:

పాఠశాలలో భోజనం సరిగా లేక విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్నారని విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వజ్రమ్మ గురువారం పాఠశాలను అకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్నం భోజన వంటశాలను, వండిన అన్నాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనంతో పాటు, మెనూ ప్రకారం కోడిగుడ్లు వండించాల్సి ఉండగా... వంట ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికి వదిలేశారని సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకుంటూ విద్యార్థుల ఆరోగ్యాలతో ఆటలాడితే ఊరుకునేది లేదని వంట నిర్వాహకులను హెచ్చరించారు. వెంటనే అన్నం నాణ్యతను మెరుగుపరిచి, మెనూ ప్రకారం భోజనం వండించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు నివేదించి వంట ఏజెన్సీ లైసెన్సును రద్దు చేయిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింత్రియాలలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం

- పాలాభిషేకం పూలమాలలతో ఘనంగా ఎన్టీఆర్ కు నివాళులు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన టీడీపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్



హుజూర్‌నగర్ సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ గుగులోతు నియోజకవర్గం చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి ధ్వంసం చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో విగ్రహం బొటనవేలు విరిగిపోయింది.

విషయం తెలుసుకున్న వెంటనే తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ గ్రామానికి చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ, "తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఈ ఘటనకు పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలి" అని డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఎన్టీఆర్ గారి విగ్రహానికి జరిగిన అవమానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. దోషులను త్వరగా అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు మేకల రామారావు యాదవ్, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు నాయక్, స్థానిక నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు మాజీ సర్పంచ్ మర్రి మేకల ఆంజనేయులు, రామకృష్ణ గౌడ్, చెడపంగు దేవయ్య, కాంపాటి నాగేశ్వరరావు, తోడేటి కోటేశ్వరరావు, మర్రి మేకల పిచ్చయ్య , చింతల కుమారి ,మేకల రమణ, మేకల శివగంగ, మర్రి మేకల గోపి తదితరులు పాల్గొన్నారు

## నీరుపేద గ్రామ ప్రజలకు శుభవార్త, ఆన్‌లైన్ ద్వారా సంతాన సలహా సూచనలు,

చేగుంట గణేష్ హాస్పిటల్ లో






జులై 23 (సి కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం, గ్రామీణ, మారుమూల ప్రాంతాల పేద నీరుపేద ప్రజలకు సంతానోత్పత్తి (సంతాన) వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఆర్ఎక్స్ పర్ట్ డిజిటల్ క్లినిక్స్, హైదరాబాద్‌లోని మామ్ ఐవిఫ్ సెంటర్ భాగస్వామ్యంతో జూలై 28న ఉచిత ఆన్‌లైన్ ఐవిఫ్ కన్సల్టేషన్ శిబిరాన్ని చేగుంటలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంత దంపతులు హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా ఆర్ఎక్స్ పర్ట్ టెలిమెడిసిన్ వేదిక ద్వారా మామ్ ఐవిఫ్ సెంటర్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ పూర్ణిమ దుర్గ, వారి నిపుణుల బృందాన్ని నేరుగా ఆన్‌లైన్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఆసక్తి గల దంపతులు సమీపంలోని ఆర్ఎక్స్ పర్ట్ డిజిటల్ క్లినిక్‌ను సందర్శించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. దూరభారం, అధిక వైద్య ఖర్చుల వల్ల ఇబ్బంది పడే గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సలహాలను చేరువ చేయడమే తమ ప్రధాన ధ్యేయమని డి.ఆర్. పట్నాయక్ తెలిపారు. వివరాలకు, రిజిస్ట్రేషన్ల కోసం ఏ. రేఖ (9989204307 - చేగుంట), ఆర్ఎక్స్ పర్ట్ (7993328843) లేదా డి.ఆర్. పట్నాయక్ (9849018186)లను సంప్రదించాలని కోరారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకునేవారిపై కఠిన చర్యలు:జిల్లా ఎస్పీ




గద్వాల:- (సి కే న్యూస్)జోగుళాంబ గద్వాల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమం పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రత్యేక పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాలతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖతదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తించిన బాలబాలికలను షెల్టర్ హోమ్‌లకు తరలిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని, 14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తామని తెలిపారు. బాలల భవిష్యత్తు పరిరక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్--12 లో 2026 జూలై 22 నాటికి జిల్లాలో పురోగతి: మొత్తం రక్షించిన చిన్నారులు -- 85 మంది (బాలురు 81, బాలికలు 4), రాష్ట్రానికి చెందిన పిల్లలు -- 67 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు -- 18 మంది, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు -- 24. ఈ గణాంకాలు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతూ గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డీసీఆర్‌బీ సీఐ టాటా బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు, డీడబ్ల్యూఓ శాఖ అధికారి సునంద, డీసీపీఓ శాఖ నుంచి నరసింహనాయుడు, ఆర్డీఓ కార్యాలయం నుంచి డి.టి. విమోచన, డీఈఓ కార్యాలయం నుంచి జీసీడీఓ కర్రెప్ప, డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జి. రాజు, డీఎల్ఓ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098 కోఆర్డినేటర్ శివలీల, ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్సైలు ఆర్. శేఖర్, సురేష్, డీసీఆర్‌బీ ఎస్సై సుకూర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఆఫీస్ కోసం 25 లక్షల విలువైన స్థలాన్ని దానం చేసిన నూతలపాటి దంపతులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలో అనంతసాగర్ గ్రామంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో.. గ్రామం మధ్యలో రామాలయం పక్కన గల స్థలాన్ని స్వర్గీయ నూతలపాటి నందమయ్య ఁ లక్ష్మీబాయమ్మ పేరు మీదవారి కుమారుడు కోడలు, మాజీ సర్పంచ్ నూతలపాటి మంగతాయమ్మ వెంకటేశ్వరావు దంపతులు వెలుగు ఆఫీస్ నిర్మాణం కొరకు సుమారు 200 గజాలు పాతిక లక్షల విలువ గల స్థలాన్ని దాతృత్వంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జడ ప్రమీల , పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం, గ్రామ పెద్దలు మరియు చింతకాని ఎంపీడీవో శ్రీనివాసరావు సమక్షంలో రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు చేసి స్థలాన్ని అనురాధ, పుల్లారావు కి అప్పగించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు నూతలపాటి వెంకటేశ్వరావు ని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ మంచి పనికి గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడూ ప్రజా సమస్యలు ఁ గ్రామ అభివృద్ధికి తోడ్పడే నాయకుడు నూతలపాటి" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కటియాల రామయ్య, మాజీ సర్పంచ్ చల్ల అచ్చయ్య, జానపాటి ఆదినారాయణ, జడ సుధాకర్, తన్నీరు రవి, తన్నీరు కృష్ణయ్య, సీతయ్య, పుల్లారావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు మరో ముందడుగు..

చెరువు ముందు తండాలో సీసీ కెమెరాల ఏర్పాటు

**మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ:**

ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణకు సహకరించే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని చెరువు ముందు తండాలో సర్పంచ్ సరితశోభన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు....

గ్రామంలో ప్రధాన కూడళ్లు, రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తించడం, చోరీలు, ఇతర నేరాలను అరికట్టడం, అవసరమైన సమయంలో పోలీసుల దర్యాప్తుకు కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని,

పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్‌కు గ్రామపంచాయతీ నుంచి అందుతున్న ఈ సహకారం అభినందనీయమని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ పేర్కొన్నారు...



## విద్యా రంగంలో వనపర్తికి 'మేఘా' ప్రగతి

30 నెలల్లో రూ.334 కోట్లతో విద్యాభివృద్ధి పనులు



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా


వనపర్తి అంటేనే 'చదువుల పర్తి'. ఆ గుర్తింపును మరింత బలోపేతం చేసే దిశగా నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో గత 30 నెలల్లో విద్యారంగానికి రూ.334 కోట్ల నిధులు కేటాయించడం విశేషం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం చేసిన వనపర్తి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.47 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి రూ.200 కోట్లు, క్రీడా పాఠశాలకు రూ.15 కోట్లు మంజూరయ్యాయి. జేఎన్టీయూ కళాశాల, పీజీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయి.

అదేవిధంగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

విద్యారంగంలో భారీగా జరుగుతున్న ఈ అభివృద్ధి పనులు వనపర్తిని మరోసారి 'చదువుల పర్తి'గా నిలబెట్టే దిశగా సాగుతున్నాయని విద్యావేత్తలు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సూర్య.. వింటేజ్ స్టయిల్




కోలీవుడ్ నుంచి పాన్ ఇండియా రేంజ్‌కి ఎదిగిన సూర్యకి మన తెలుగు ప్రేక్షకుల్లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. తాజాగా వచ్చిన మాస్ యాక్షన్ చిత్రం 'వీరభద్రుడు' తో ఆయన ఘనమైన కంబ్యాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మాస్ అవతారంతో ఆకట్టుకున్న సూర్య, ఇప్పుడు టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' తో 'గజిని' నాటి జ్ఞాపకాలను గుర్తుచేసేలా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ కొత్తగా విడుదల చేసిన పోస్టర్లు అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్లలో ఆయన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్‌గా మారింది. బ్రౌన్ కలర్ సూట్‌లో ఎలిగెంట్‌గా కనిపిస్తూ మళ్ళీ పాత కాలం నాటి రెట్రో ఫీల్‌ని తీసుకొచ్చారు హీరో. దీంతో ఈ పుట్టినరోజు వేడుక ఫ్యాన్స్‌కి మరింత సందడిగా మారింది. ఇదే క్రమంలో చిత్ర యూనిట్ మరో కీలక అప్‌డేట్ కూడా షేర్ చేసింది – సినిమాలోని రెండో పాటను ఈ సాయంత్రమే విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో ఈ సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఎపిక్.. అన్నతో డేట్ గేమ్?



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా జంటగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రణబాలి' గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ముందుగానే ప్లాన్ చేశారు. అయితే, ఈ డేట్‌ను సినిమా మిస్ చేయనుందనే టాక్ ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఆసక్తికరంగా ఇదే డేట్‌ను విజయ్ తమ్ముడు ఆనంద్ దేవరకొండ సొంతం చేసుకోబోతున్నట్లు సమాచారం. దర్శకుడు ఆదిత్య హాసన్ తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ 'ఎపిక' లో ఆనంద్ సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. వాస్తవానికి ఈ చిత్రం ఈ జూలైలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా, ఏవో కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం, రణబాలి వాయిదా పడితే అదే డేట్‌ను 'ఎపిక' కైవసం చేసుకునే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. సంగీత దర్శకుడు హీషం అబ్దుల్ వాహాబ్ స్వరాలు అందిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇరు చిత్రాల డేట్ క్లాష్ నిజంగా జరిగితే అది సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీయవచ్చు.

# 'ది ప్యారడైజ్' క్లైమాక్స్ కసరత్తు



టాలీవుడ్ నుంచి భారీ అంచనాల మధ్య రాబోతున్న చిత్రాల్లో నాచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' ఒకటి. 'దసరా' తో మెప్పించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈసారి సృష్టించిన కొత్త ప్రపంచాన్ని చూసేందుకు పాన్ ఇండియా ప్రేక్షకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ నిడివి పెరుగుతూ, రిలీజ్ ఆలస్యం అవుతుండటంతో అభిమానులు కాస్త నిరుత్సాహానికి గురవుతున్నారు. దీనికి ప్రధాన కారణం సినిమా చిత్రీకరణ ఇంకా పూర్తి కాకపోవడమే. తాజా అప్‌డేట్ ప్రకారం, ప్రస్తుతం చిత్ర యూనిట్ సినిమాలోని కీలకమైన, భారీ క్లైమాక్స్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తోందట. ఈ షెడ్యూల్ ముగిశాక కొద్ది రోజుల్లోనే అవైటెడ్ ఐటమ్ సాంగ్ చిత్రీకరణను చేపట్టనున్నారు. ఈ రెండు కీలక షెడ్యూళ్ల పూర్తయిన తర్వాతే రిలీజ్ డేట్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు ఫ్యాన్స్ ఓపిగ్గా వేచిచూడక తప్పదు.

# కల్యాణి.. 'ప్రళయ' ప్రిపరేషన్



సూపర్ హీరో చిత్రం 'లోకా చాప్టర్ 1: చంద్ర' లో కీలక పాత్రలో మెరిసి, యాక్షన్ ఎపిసోడ్లతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న మలయాళ నటి కల్యాణి ప్రియదర్శన్ ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. గతేడాది ఈ చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు నెలకొల్పిన ఆమె, బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ సరసన 'ప్రళయ' చిత్రంలో నటించనున్నారన్న ప్రచారం హిందీ ఇండస్ట్రీలో ఎప్పటి నుంచో జోరుగా సాగుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ వెలువడింది – జాంబీ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాలో కల్యాణి ఉత్కంఠభరిత యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు హై-ఆక్టేన్ స్టంట్స్ కూడా చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి జై మెహతా దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాత హన్సల్ మెహతా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు తుది దశకు చేరుకోగా, వచ్చే నెలలో చిత్రీకరణ ప్రారంభం కానుందని సమాచారం. దీపావళి నాటికి తొలి షెడ్యూల్ పూర్తి చేసి, రణ్‌వీర్ పితృత్వ విరామంలోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇక 'ప్రళయ' తర్వాత కల్యాణి 'లోకా 2' సహా 'జీని', 'మార్షల' వంటి మరిన్ని చిత్రాల్లో కనువిందు చేయనుంది.

## హాట్ స్టార్!


ప్రీతి ముకుందన్

# లవ్ స్టోరీకి.. మెగా బ్లెస్సింగ్స్

కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'చెన్నై లవ్ స్టోరీ' ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. సాయి రాజేష్, రాఖచీ కలిసి నిర్మించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టైటిల్ వినగానే తనకు చెన్నైలోని మధురమైన జ్ఞాపకాలు గుర్తొచ్చాయని చిరు పేర్కొన్నారు. తనను అభిమానిస్తూ ఇండస్ట్రీలో మంచి స్థాయికి ఎదిగిన టీమ్‌ను ఆశీర్వదించడానికే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. తనను ఆదర్శంగా తీసుకుని అభిమానులు విజయాలు అందుకుంటుంటే గర్వంగా అనిపిస్తుందని, సాధారణ అభిమాని స్థాయి నుంచి నిర్మాతగా ఎదిగిన రాఖచీ ప్రయాణం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అలాగే రెండు జాతీయ అవార్డులు అందుకున్న సాయి రాజేష్ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం అభినందనీయమని అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం తక్కువ కాలంలోనే ప్రేక్షకుల మనసు గెలుచుకున్నాడని, ఈ చిత్రంతో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియను, సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన నేపథ్య


సంగీతాన్ని ప్రత్యేకంగా ప్రశంసించిన చిరు, కొత్త ప్రతిభలను ప్రోత్సహిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# బుట్టబొమ్మకు భలే ఛాన్స్!

స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ తెచ్చుకున్న భామ పూజా హెగ్డే. 'బుట్టబొమ్మ' అని ఫ్యాన్స్ ఎంతో ప్రేమగా పిలుచుకునే పూజా ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు సౌత్ ఇండస్ట్రీలో ఆచితూచి అడుగులు వేస్తోంది. వరుస ఫ్లాపులు, బాలీవుడ్‌లో సినిమా ఛాన్సుల కారణంగా పూజా హెగ్డే దాదాపు టాలీవుడ్‌కు దూరమైంది. అయితే, దుల్కర్ సల్మాన్‌తో 'శ్రీశ్రీ' సినిమాలో పూజా నటిస్తుండటంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆసక్తిగా చూస్తున్నారు. ఇప్పుడు నేరుగా ఓ టాలీవుడ్ ప్రాజెక్ట్‌లో నటించే ఛాన్స్ పూజాకు వచ్చినట్లు సినీ సర్కిల్స్‌లో టాక్. మాస్ రాజా రవితేజ, కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు కాంబినేషన్‌లో దర్శకుడు హసిత్ గోలి త్వరలో మల్టీస్టారర్ తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది. సినిమాలో రవితేజ సరసన హీరోయిన్‌గా పూజాకు ఛాన్స్ వచ్చిందట. రవితేజతో ఆమె కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందా? అని అభిమానులు అప్పుడే ఊహించేసుకుంటున్నారు. అయితే, ఈ విషయంపై ఇంకా ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. దీంతో పూజాకు నిజంగానే మాస్ ఛాన్స్ దక్కేనా.. ఆమెకు ఈ సినిమాతో తిరిగి టాలీవుడ్‌లో లక్ కలిసొచ్చేనా.. అని ఫ్యాన్స్ ఆసక్తిగా చూస్తున్నారు.

# రామ్స్.. న్యూ చాప్టర్!



'ఫ్యామిలీ స్టార్' ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, దర్శకుడు పరుశురామ్ తన తదుపరి చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్‌తో ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే కళ్యాణ్ రామ్‌కు ఒక కథను వినిపించి మెప్పించిన పరుశురామ్, త్వరలో పూర్తి స్థాయి స్క్రిప్ట్ నరేషన్ ఇచ్చి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణ్ రామ్, వెంకటేష్‌తో కలిసి దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ మల్టీస్టారర్ చిత్రం 2027 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుండగా, పరుశురామ్-కళ్యాణ్ రామ్ కాంబినేషన్ చిత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మరికొద్ది రోజుల్లో అధికారికంగా వెలువడే అవకాశం ఉంది. ఒకవేళ ఈ కాంబినేషన్ కథ కుదిరితే, పరుశురామ్ మార్క్ మాస్ ఎంటర్‌టైనర్‌ను కళ్యాణ్ రామ్ కెరీర్‌లో మరో కీలక మలుపుగా చూడొచ్చని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.